# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- పట్టు సంచిలో బంగారు గుడ్లు?
  **- ఎండు మిరపకాయలు**
- అన్నకు అందవు కానీ.. తమ్ముడికి అందుతాయి?
  **- పెదవులు**
- మేమిద్దరం మిమ్మల్ని మోస్తాం. మీ అవసరం తీరాక మూలన పడుకుంటాం?
  **- చెప్పులు**

## పెద్దల మాట



ఆహారానికి మంచి
రుచిని తెచ్చేది
ఆకలి మాత్రమే!
**- సోక్రటీస్**

## జతచేయండి



**కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**

## తెలుగు కథ

# బరువు

**ఒకపారి** మన తిక్క శంకరయ్య పండుగకు అత్తగారింటి వోతండు. ఆళ్ల ఊరికి పోవాల్నంటె.. నడిమిట్ల పడువెక్కి ఆగు దాటాలె! పండుగయాళ్ల గదా! గా దినం జరంత మంది ఎక్వ ఉన్నరు! ఆశతోని పడువాయినే ఒక్కపారే ఎక్వమందిని ఎక్కిచ్చుకున్నడు. కొంతదూరం పోయెటాల్లకు.. పడువ కొంచెం కొంచెం లోపల్లోపలికి మునుగవట్టింది. గది సూశిన పడువాయినె.. ''అయ్యా! బరువు ఎక్వ అయ్యింది! మీ తానున్న సామాను నీళ్లల్ల పారెయ్యిండ్రి! బరువు వోతె మనకేంగాదు. లేకుంటె.. అందరం మునిగి సత్తం!'' అంట బతిమిలాడిండు. అండ్లున్న అందరూ కొత్త అల్లుండ్లే! అత్తగారింట బట్టలు, మిఠాయిలు తీస్కవోతాండ్లు. ఆళ్లాళ్ల రుబాబులు సూయించుకోనీకి ఎవ్వలూ పడెయ్యలే! మన తిక్కోడు ముంగటికచ్చి.. ''అన్నలూ.. ఒకపని జేద్దాం! కుడిదిక్కు కొందరు రాండ్రి. పడువను లేవదుదాం. అటెన్క ఎడుమదిక్కు సుత లేవదుదాం.. మునుగకుంట..'' అంట అన్నడు. ఆడు అన్నదే అన్నట్టు.. అందరు గల్శి రొండు శేతులతోని పడువ కొసలు వట్టుకొని గట్టిగ లేవట్టిండ్రు. ఒక్కసారే లేపెవరకు.. జట్క ఇచ్చి ఎల్లెల్కల వడ్డది పడువ!

... ✍ పత్తిపాక మోహన్




## పూరించండి

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**



_ar



_gg

## మీకు తెలుసా?



లద్దాక్ ప్రాంతానికి కొత్తగా ఎవరు వెళ్లినా సరే.. ఒక రోజంతా బెడ్‌పైనే ఉండాలన్న నిబంధన ఉన్నది. ఆక్సిజన్ తక్కువగా ఉండే అక్కడి వాతావరణానికి మన శరీరం అలవాటు పడాలంటే.. ఇలా విశ్రాంతి తీసుకోవాల్సిందేనట.

## టంగ్ ట్విస్టర్స్

Tom threw Tim three thumbtacks

## పద్యం - భావం

**ఉదధిలోన నీళ్లు ఉప్పలుగా జేసె**
**పసిడి గలుగు వాని పిసిని జేసె**
**బ్రహ్మదేవు సేత పదడైన సేతరా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** బ్రహ్మదేవుడు అపారమైన సముద్రాన్ని సృష్టించాడు. కానీ, దానిలో నీరు తాగడానికి వీలులేకుండా ఉప్పుగా ఉంచాడు. అలాగే ఒక సంపన్నుడిని పుట్టించి.. పిసినిగొట్టు వాడిగా మార్చాడు. ఇలాంటి పనులు బూడిదతో సమానం!